పడిపూజలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి దంపతులు

పడిపూజలో పాల్గొన్న మాజీ మంత్రి

బాధిత కుటుంబానికి పరామర్శ

ఖిల్లా ఘణపురం, డిసెంబర్ 2: మండల కేంద్రానికి చెందిన చిన్న ఆంజనేయులు గౌడ్ గురు స్వామి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , వాసంతి దంపతులు, వారి కుమార్తె డాక్టర్ ప్రత్యూష పాల్గొని స్వామివారిని అభిషేకించారు. అనంతరం గురుస్వామి ఆంజనేయులుగౌడ్‌ను మాజీ మంత్రి సన్మానించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలోని 1వ వార్డు కౌన్సిలర్ కాగితాల లక్ష్మీ నారాయణ తన స్వగృహంలో అయ్యప్ప స్వామి పటం పూజ నిర్వహించగా పాల్గొని పూజలు చేశారు. పూజ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, బీచుపల్లియాదవ్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, కాగితాల గిరి, నందిమల్ల ఆశోక్, గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట, డిసెంబర్ 2 : మండలకేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ద్యారపోగు నాగరాజు తండ్రి ద్యారపోగు నాగన్న (65) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృత దేహం వద్ద పూలమాల ఉంచి సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, గ్రామ అధ్యక్షుడు మన్యంనాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ గువ్వల రాములు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్ నాయకులు వడ్డెమాన్ రవి, మహేశ్, మహేందర్, కాశీనాథ్, రాజేశ్ ఉన్నారు.

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురుకుల బాట

పాఠశాలలను తనిఖీ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఖిల్లా ఘణపురం, డిసెంబర్ 2: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన పాఠశాలలు, మోడల్ స్కూల్ , వసతి గృహాలను సోమవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ గురుకుల బాల ఇన్‌చార్జి శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ 9నెలలుగా అనేక రకాల సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని, నియోజకవర్గంలో ఏ పాఠశాలకు వెళ్లిన కూడా సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంపై డీఎంకు పలుమార్లు మొరపెట్టినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. బడిలో పెట్టే కోడి గుడ్డులో కోడి పిల్లలు ప్రత్యక్షమవ్వడం ఆశ్చర్యకరమని, గడువు ముగింపు చేరువలో ఉన్న నిత్యావసర సరుకులు, ప్రభుత్వానికి సంబంధించిన భోజన పట్టిక ఎక్కడ కూడా పాఠశాలల్లో కల్పించకపోవడం చాలా బాధాకరమన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి కూడా విద్యార్థులు సమస్యలపై వినతి పత్రం అందజేసినా లాభం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా సంచాలకులు అమరేందర్, లక్ష్మణ్‌గౌడ్, శిప్రసాద్ యాదవ్, లక్ష్మీకాంత్, అఖిలేందర్, నవాజ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు హేమంత్, ఎంపీటీసీ వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలా..? పార్టీ కార్యాలయాలా ?

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు

మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు బాల రాజు

గోపాల్‌పేట, డిసెంబర్ 2 : కాంగ్రెస్ సర్కార్‌లో ప్రభుత్వ కార్యాలయాలు కాంగ్రెస్ నాయకులకు కొమ్ము కాస్తూ, పార్టీ కార్యాలయాలుగా పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు అన్నారు. ఓ రైతు ఆత్మహత్యాయత్నంపై సోమవారం ఆయన మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు . మండలంలోని ఏదుట్లకు చెందిన సాయిరెడ్డి అన్న దమ్ముల భూతగాదాలో తమకు న్యాయం చేయమని ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతూ, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో, కలెక్టరేట్‌లో పురుగు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడటం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకుల మాటలు విని వాస్తవాలకు విరుద్ధంగా పని చేస్తుండటం వల్లే ఇలాంటివి చోటు చేసుకుంటున్నాయని, కలెక్టరేట్‌లో రైతు ఆత్మహత్యాయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు అడ్డాకుల తిరుపతి యాదవ్, వెంకటేశ్వర్ రావు, ఎండీ మతీన్ శంకరయ్య, కృష్ణయ్య యాదవ్, కాశీనాథ్, సత్యనారాయణ, మన్యంనాయక్ తదితరులు ఉన్నారు.

నిర్మాణాలపై టౌన్‌ప్లానింగ్ ఏడీ ఆరా

- మాస్టర్ ప్లాన్ సర్వేపై వచ్చారని చెబుతున్న అధికారులు

గద్వాల టౌన్, డిసెంబర్ 2 : పట్టణ ప్రణాళిక విభాగం ఏడీ సత్యభామ సోమవారం గద్వాల మున్సిపాలిటీలో పర్యటించారు. అయితే ఏడీ పర్యటనపై పట్టణ ప్రణాళికా అధికారులు, కమిషనర్ పొంతన లేని సమాధానాలు చెప్తూ వాస్తవాలు దాటవేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ కోసం చేపట్టిన సర్వేను పరిశీలించేందుకు ఏడీ వచ్చారని పట్టణ ప్రణాళిక అధికారి చెప్తుండగా...కమీషనరేమో ఏడీని నేను కలవలేదు..ఎందుకు వచ్చారో కనుక్కోలేదని సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉంది. పట్టణాలో చేపట్టిన కొన్ని నిర్మాణాలను, వెంచర్లను పరిశీలించేందుకు ఏడీ వచ్చినట్లు తెలిసింది. భీంనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్, కృష్ణవేణి చౌరస్తాలోని ఓమాల్ నిర్మాణాలకు జారీ చేసిన ఓసీ సర్టిఫికెట్‌పై అభ్యంతరాలు చెబుతూ గత కమిషనర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారని ఆ మేరకు వాటిని పరిశీలించారని సమాచారం. అలాగే సుంకులమ్మ మెట్టులో నిర్మిస్తున్న కట్టడంపై సీఎం ప్రజావాణిలో కొందరు ఫిర్యాదు చేశారని దానిని కూడా ఏడీ పరిశీలించినట్లు తెలిసింది. అలాగే గంజిపేటలోని వెంచర్‌పై, జమ్మిచేడు దగ్గర ఉన్న ఓ లేఅవుట్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అనుమతులు ఇచ్చారన్న ఫిర్యాదుపై ఏడీ పూర్తి విచారణ చేసినట్లు సమాచారం. అయితే విచారణనుగో ప్యంగా ఉంచి పొంతన లేని సమాధానాలు చెప్తున్న అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

BEFORE THE HON'BLE SUB REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT: MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 83 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Makthal Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah.
...DISPUTANT
AND
K.Raghavendra Chary & Others
...OPPONENTS No: 1 to 4
NOTICE
1. K.Raghavendra Chary, S/o: Krishnaiah Chary, Age: 40Years, Occ: Artisan Gr-II, At SS Kolpur, Emp: 5107497, R/o: H.No: 3-115, Azad Nagar, Makthal, Narayanpet Dist. Ph: 9010248653
2. Mareppa, S/o: Dasthagiri, Age: 44Years, Occ: Asst Line Man AE/OP/Makthal, Emp: 1075359, R/o: H.No: 2-140, Pacharla, Waddepally, Alampur, Jogulamba Gadwal Dist
3. V.Srinivasulu, S/o:V Narsimulu, Age: 35Years, Occ: 33/11 KV SS Paspula, TSSPDCL Narayanpet, Emp: 5107534, R/o: H.No: 3-20, Annampally Street, Makthal, Narayanpet Dist. Ph: 7569449779.
4. Hasan Pasha, S/o: Kashim Pasha, Age: 38Years, Occ: AE/OP/Maganoor Division, Emp: 5106863, R/o: H.No: 3-24, Panchadev Pahad, Makthal, Narayanpet Dist. Ph: 9848124979.
.... OPPONENTS No: 1 to 4
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **07-12-2024** for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-11-2024
Counsel for Disputant
Sd/- **MOHAMMED.AVEZ**
Advocate
H.NO:1-6-61/F, Palsab Gutta, Mahabubnagar. **Cell:9848234978**

అవగాహనతోనే హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టవచ్చు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

2కే రన్‌ను ప్రారంభిస్తున్న చిన్నారెడ్డి, కలెక్టర్

వనపర్తి టౌన్, డిసెంబర్ 2 : అవగాహన తోనేహెచ్ఐవీ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. డిసెంబర్ 1వ తేదీ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌లు హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

విజయవంతం చేయాలి

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 6న సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం పిలిచింది అనే పేరుతో జిల్లాలో నిర్వహించే కళాకారుల కార్యక్రమానికి సంబంధించి అదనపు కలెక్టర్ వెంకట్ ఠాక్కర్‌తో కలిసి కలెక్టర్ నోడల్ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వహణ కోసం సాంస్కృతిక శాఖ తరఫున ప్రముఖ కళాకారుడు అంతాపా దుల నాగరాజు ఆధ్వర్యంలో 80 మంది కళాకారుల బృందం జిల్లాకు రానుందని చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వీరి కళా ప్రదర్శనలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

2కే రన్ ప్రారంభం

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. సోమవారం ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన మేరకు జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ 2కే రన్ కార్యక్రమాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన 2కే రన్ ఆర్డీవో ఆఫీస్ వరకు చేరుకొని తిరిగి బాలుర జూనియర్ కళాశాల మైదానం వరకు చేరుకొని ముగిసింది.

వైద్య, ఆరోగ్య శాఖకు ప్రాధాన్యత

వనపర్తి టౌన్, డిసెంబర్ 2 : విద్యా, వ్యవసాయ రంగంతో పాటు వైద్య ఆరోగ్య శాఖకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతని స్థుతిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో సోమవారం ప్రభుత్వ జనరల్ దవాఖాన, నర్సింగాయపల్లిలో ఉన్న ఎంసీహెచ్ పోలో నూతనంగా ఏర్పాటు చేసిన 10కేఎల్ కెపాసిటీ కలిగిన ఆక్సిజన్ ప్లాంట్, ఆఫ్తాల్మాలజి శస్త్ర చికిత్స థియేటర్, ఆధునీకరించిన ప్రసూతి వార్డును ప్రారంభించారు.

జిల్లాకు పారామెడికల్ కళాశాల రావడం చాలా సంతోషం

వైద్య పరంగా వనపర్తి జిల్లాకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలతో పాటు పారా మెడికల్ కళాశాల రావడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌నుంచి వర్చువల్ ద్వారా రాష్ట్రంలోని 16 నర్సింగ్, 28 పారామెడికల్ కళాశాలలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదర్శ్ సురభి, వైద్య విద్యార్థులతో కలిసి జిల్లా మెడికల్ కళాశాలలో వీక్షించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ 28 పారా మెడికల్ కళాశాలల్లో భాగంగా వనపర్తి జిల్లాకు పారా మెడికల్ కళాశాల మంజూరైందని అన్నారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలలోనే ఈ రోజు నుంచే తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. పారామెడికల్ కోర్సులో ఈసీబీ విభాగంలో 10మంది, అనస్థేషియా కోర్సులో 28మంది విద్యార్థులు ప్రవేశం పొందారని నేటి నుంచి తరగతులు సైతం ప్రారంభమైనట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సునందిని తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

గద్వాల అర్బన్, డిసెంబర్ 2 : రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. రైల్వే కానిస్టేబుల్ సంతోష్ కథనం ప్రకారం గట్టు మండలం పరిధిలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన నాగరాజు జిల్లా కేంద్రంలోని రెండో రైల్వే గేటు సమీపంలోని రైలు పట్టాల మీద పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. నాగరాజు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు

రోడ్డు ప్రమాదంలో ..

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 2 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకుమానవపాడు మండల కేంద్రానికి చెందిన నారాయణ (53) కార్పెంటర్ సామగ్రిని కొనుగోలు చేసేందుకు కర్నూల్ పట్టణంలోని బళ్లారి చౌరస్తా వద్దకు వెళ్లి కార్పెంటర్ సామగ్రి కొను గోలు చేసుకొని రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుతుండగా ప్లే ఓవర్ కింద లారీ అతివేగంగా నారాయణపైకి దూసుకెళ్లింది. దీంతో లారీ టైర్ కింద పడిన నారాయణ తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

బాధితులకు భరోసానివ్వాలి

- ఎస్పీ రావుల గిరిధర్

నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, డిసెంబర్ 2 : అంకిత భావంతో సేవలందిస్తూ స్టేషన్‌కు వచ్చిన బాధితులకు భరోసానివ్వాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా నుంచి పోలీస్ శాఖకు ఎంపికైన 85 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 33మంది ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు వెళ్లి 9నెలల శిక్షణ పూర్తి చేసుకొని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని చేరుకున్న సందర్భంలో వారికి ఎస్పీ గిరిధర్ దిశానిర్దేశం చేశారు. నూతన కానిస్టేబుళ్లందరికీ 15రోజులపాటు పోలీస్‌శాఖలో అన్ని రకాల డ్యూటీలపై శిక్షణ ఇస్తారని ఎస్పీ చెప్పారు. వివిధ నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రాధాన్యమివ్వాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, సాయుధ దళ అదనపు ఎస్పీ వీరా రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్, నూతన కానిస్టేబుళ్లు, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

అంకిత భావంతో పని చేయాలి

- ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, డిసెంబర్ 2 : పోలీస్ శాఖ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ తోట శ్రీనివాస రావు పేర్కొన్నారు. నూతనంగా ట్రైనింగ్ పూర్తి చేసుకొని సొంత జిల్లాలో విధులు నిర్వహించబోతున్న కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండి వచ్చిన సవాళ్లను ఎదుర్కొని ప్రజలకు సేవ అందించాలని సూచించారు. జిల్లా నుంచి మొత్తం 72మంది మహిళా కానిస్టేబుల్ ఇతర విభాగాలలో శిక్షణ పొందినట్లు తెలిపారు. అనంతరం వీరిని అన్ని శాఖలో నియమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ గుణశేఖర్, ఆర్ఐ వెంకటేశ్, ఎస్సైలు శ్రీనివాస్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

చివరి ఆయకట్టుకూ నీరు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- సంగాల రిజర్వాయర్ ద్వారా నీటి విడుదల

సంగాల చెరువు ద్వారా నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల రూరల్, డిసెంబర్ 2 : చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గద్వాల పట్టణ సమీపంలోని సంగాల రిజర్వాయర్ నుంచి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం కృష్ణమ్మ తల్లికి పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జెడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హన్మంతు, కాంగ్రెస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేశ్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, రామకృష్ణ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు, రైతులు పాల్గొన్నారు.

చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల, డిసెంబర్ 2 : ప్రభుత్వం అందించే సీఎం సహాయనిధి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కేటీదొడ్డి మండలంలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన అరుణకు రూ.18వేలు, మల్దకల్ మండలంలోని మల్లెందొడ్డి గ్రామానికి చెందిన కాత్యాయనికి రూ.44వేల చెక్కును మంజూరు కాగా బాధిత కుటుంబాలకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కురుమన్న వెంకట్రేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

వనపర్తి టౌన్, డిసెంబర్ 2 : ప్రజావాణి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

సర్వే డేటా ఎంట్రీ వేగంగా పూర్తి చేయాలి..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారంలను ఆన్‌లైన్ డేటా ఎంట్రీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా నాణ్యతగా డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. ప్రతిరోజు డేటా ఎంట్రీ టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. ఫారంలను చాలా జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని అన్నారు.

పండుగ వాతావరణంలో విజయోత్సవాలు..

పండుగ వాతావరణంలో ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. డిసెంబర్ 9వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో విజయోత్సవాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పోలీస్ ప్రజావాణికి 13 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 2: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 13ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. 12 భూతగాదాల ఫిర్యాదులు, 1 పరస్పర గొడవల ఫిర్యాదులు మొత్తం 13 ఫిర్యాదులు అందాయని ఎస్పీ తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

గద్వాల, డిసెంబర్ 2 : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి 40 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఇంటర్‌విద్యాశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన మాదక ద్రవ్యాల నిర్మూలన గోడపత్రికను సంబంధిత ఇంటర్ జిల్లా అధికారి హృదయరాజ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ గోడపత్రికలను జిల్లాలోని అన్ని కళాశాలల్లో అతికించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

గోపుర కలశాలు వితరణ

మల్దకల్, డిసెంబర్ 2 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయానికి మల్దకల్ గ్రామానికి చెందిన సింగనేడు ఈరమ్మ, బూదయ్య శెట్టి జ్ఞాపకార్థం వారి కుమారులు జ్యోతిశ్రీ నర్సిం హయ్య, పావని నర్సింహయ్య స్వామివారి గోపురానికి కలశాలను వితరణ చేశారు. మొత్తం 10 కలశాలు చేయించగా వీటి విలువ .రూ.లక్ష ఉంటుందని తెలిపారు. వీటిని సోమవారం ఆలయంలో ఆలయ అర్చకుడు రమేశాచారి అందజేయగా స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయాధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో నరేందర్‌శెట్టి, కంసలి కృష్ణ, నరేందర్ గౌడ్, చంద్ర శేఖర్ రావులు పాల్గొన్నారు.

అలంపూర్ చౌరస్తాలో వర్షం

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 2 : ఉండవల్లి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం చిన్నపాటి వర్షం కురిసింది. అలంపూర్ చౌరస్తా, ఉండవల్లి, బొంకురు, మెన్నిపాడు, పుల్లూరు, కలుగోట్ల ఇతర గ్రామాల్లో సాయంత్రం చిన్నపాటి వర్షం కురిసింది. భారీ వర్షాలు వస్తే పంటలు దెబ్బతింటాయని రైతులు భయాందోళన చెందారు.

సంక్షేమ పథకాలు ఆగవు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత జెడ్పీ పాఠశాల ఆవరణలో ఆదనపు గదులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత/ఆత్మకూరు. డిసెంబర్ 2: ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయడంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా వాటిని సకాలంలో ప్రజలకు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ముందుగా సోమవారం అమరచింత పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ.10లక్షలతో నిర్మాణం చేపడుతున్న ఆదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం అమరచింత, ఆత్మకూరు మండలాల్లో వివిధ గ్రామాలకు చెదిన బాధితులకు ఆయన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు వైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్, కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, విష్ణు తదితరులు ఉన్నారు.

ఎంజీకేఎల్ఐ కాల్వ పరిశీలన

పాన్‌గల్, డిసెంబర్ 2 : మండలంలోని మల్లాయిపల్లి గ్రామశివారులో ఉన్న ఎంజీకేఎల్ఐ మేజర్ కాల్వ-4ను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు సోమవారం జిల్లా ఇరిగేషన్ ఈఈ మ